అర్థమయ్యే రీతిలో బోధించాలి: సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేపట్టాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ సూచించారు. పట్టణంలోని అమలనాధుని వారిపాలెం ప్రాథమిక పాఠశాలను సబ్ కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు చదువు ఎలా సాగుతుందో పరిశీలించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని, ఉన్నత చదువులు చదివి సమాజ హితానికి దోహదపడాలని విద్యార్థులకు అమె ఉద్బోధించారు. ఈ సందర్భంగా సదరు పాఠశాలలో వివిధ తరగతులు చదువుతున్న 20 మంది విద్యార్థులకు ఆధార్ లేదని ఆమె గుర్తించారు. దానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్ అనూషకు సూచనలు చేశారు. పిల్లలకు పుట్టిన తేదీ ధృవపత్రాల సమస్యకు ప్రత్యామ్నాయం చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆమె ఆదేశించారు. పాఠశాల తరగతి గదులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట కందుకూరు మండల విద్యాశాఖ అధికారి కె. సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 05, ఏప్రిల్ -2025 4 పేజీలు

ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గృహ నిర్మాణ కార్యక్రమంలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అధిగమించి అర్హత గల ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డితో కలిసి మంత్రి పార్థసారథి టీపీ గూడూరు మండలంలోని వరిగొండ, పొదలకూరు మండలంలోని చిట్టేపల్లి తిప్ప గ్రామాల్లోని పేదల గృహ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం జెడ్పి హాల్లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, సర్వేపల్లి, కావలి,కోవూరు, ఉదయగిరి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కాకర్ల సురేష్, నుడా చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ యం డి రాజబాబు, జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌లతో కలసి జిల్లాలోని గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ పేదల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు మొత్తాలను మంజూరు చేశామన్నారు. ఎస్సీ, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, ఆదివాసి గిరిజనులకు లక్ష రూపాయల వంతున మంజూరు చేసామన్నారు. ప్రస్తుతమున్న అధిక ధరలను దృష్టిలో ఉంచుకొని పేద ఎస్సీ,ఎస్ టి, బీసీలకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ గృహ నిర్మాణ యూనిట్ కాస్ట్‌ను 1.8 లక్షల నుండి 2.5 లక్షల వరకు పెంచామన్నారు. గృహ నిర్మాణ శాఖలో ఎటువంటి నిధుల కొరత లేదని,

క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతాయన్నారు. రాబోవు సంవత్సరం 2026 మార్చి ఆఖరుకు లక్ష్యంగా నిర్ణయించుకున్న గృహాలను పూర్తి చేయవలసి ఉందన్నారు. పిఎంఏవై2లో నిర్దేశించుకున్న నిర్మాణాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రీ డిజైన్ చేసి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జల్జీవన్ మిషన్లో ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలను అనుసంధానం చేసి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా కాలనీలలో మౌలిక సదుపాయాల కోసం నరేగా పనులలో చేరిస్తే రాష్ట్రస్థాయిలో మ్యాచింగ్ గ్రాంట్ మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో అమాయక గిరిజనులను మోసం చేసి ఇళ్లు నిర్మించకుండానే ఆయా మొత్తాలను దిగమింగిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. క్రిమినల్ కేసులు పెట్టేందుకు సైతం వెనుకాడేది లేదన్నారు. అదేవిధంగా శాఖపరంగా సరైన పర్యవేక్షణ లేనందున అవకతవకులు జరిగాయన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై శాఖపర చర్యలు ఉంటాయన్నారు. తప్పు చేయని, నిజాయితీగల ఉద్యోగులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.

భ్రష్టు పట్టించారు :మంత్రి ఆనం విమర్శ

మంత్రి రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేదలకు గృహ నిర్మాణాలు చేసినప్పటికీ, గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ కార్యక్రమంను పూర్తిగా అభాసుపాలు చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంను భ్రష్టు పట్టించిన విధంగానే, మూడు ఆప్షన్లతో హౌసింగ్ కార్యక్రమాన్ని భ్రష్టు పట్టించారన్నారు. అనుభవం లేని కాంట్రాక్టర్లకు నిర్మాణ కార్యక్రమాలు అప్పగించడంతో అవకతవకలు జరిగాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆయా శాసనసభ్యులతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను ఏమేరకు పూర్తి చేయవచ్చో పరిశీలన చేయాలన్నారు. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ అమాయక గిరిజనులను మోసం చేసిన అవినీతి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లు 70 శాతానికి పైగా పునాదులు పనికిరాని స్థితిలో ఉన్నాయన్నారు. వాటిని ప్రత్యేక ఇంజనీర్ల బృందంతో పరిశీలన చేయించి తదనగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. విజిలెన్స్ విచారణలో తేలిన 120 కోట్ల అవినీతి సొమ్మును తిరిగి రాబట్టాలన్నారు. భవిష్యత్తులో మరెవరు ఈ విధమైన చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.కోవూరు ఎమ్మెల్యే

2

అకాల వర్షాలతో రైతులు అప్రమత్తం : వ్యవసాయ శాఖ అధికారి ప్రతాప్

విశాలాంధ్ర - కలువాయి : ఐఎండి సమాచారం ప్రకారం రాబోయే 2-3 రోజులలో ఉరుములతో కూడిన అకాల వర్షాలు,వడగళ్ళు వానలు పడే సూచనలు ఉన్నాయని,కావున రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి ప్రతాప్ సూచించారు. మండల కేంద్రమైన కలువాయిలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉన్న వరి ఆర్ఎన్ఆర్ 15048 రకం 900 ఎకరాలు, కేఎన్ఎం 1638 రకం కోతకు రావడానికి ఇంకా నెల రోజులు పడుతుందని తెలిపారు. ఈ 2-3 రోజులలో వరి కోతకు కోసే రైతులు కోతను మార్చుకోవాలని సూచించారు. రైతులంతా నల్లపట్టలు సిద్ధంగా ఉంచుకుని,కల్లాలలో ఉన్న ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. వరి కోసిన తర్వాత తేమ శాతం 23-27 % ఉందని తెలియచేశారు. ప్రభుత్వం కలువాయి మండలంలో 7 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. కావున ధాన్యం అమ్ముకోవాలన్న రైతులు తేమ శాతం 17% ఉండేలా చూసుకున్నట్లైతే, రైతు సేవా కేంద్రాల ద్వారా షెడ్యూలింగ్ ఇచ్చి , ప్రాథమిక సహకార సంఘం ద్వారా, ధాన్యం కొనుగోలు చేస్తారని రైతులకు సూచించారు.అదే విధంగా కలువాయి గ్రామంలో వంట కొత్త ప్రయోగం నిర్వహించారు.ఈ ప్రయోగం ద్వారా ఎకరాకు 3.5 పుట్లు ధాన్యం వస్తుందని అంచనా వేశారని తెలిపారు. ఈ సమావేశంలో ఏఈఓ డి.రామకృష్ణ, విఏఏలు మేఘన,సాయి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు కల్పించండి

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు నియోజకవర్గం పరిధిలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. శుక్రవారం నెల్లూరు నగరం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆమె కోవూరు నియోజకవర్గ పరిధిలోని గృహ నిర్మాణ సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న 869 మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన 2 కోట్ల 84 లక్షల 90 వేల బకాయిలు త్వరగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కోవూరు నియోజకవర్గంలో 2,502 ఇళ్ళు నిర్మించేందుకు అగ్రిమెంట్ చేసుకున్న30 మంది కాంట్రాక్టర్లు ఐదేళ్లలో కేవలం 640 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారన్నారు. సకాలంలో పనులు చేయని పాత కాంట్రాక్టర్లను తొలగించి కొత్త కాంట్రాక్టర్ల ద్వారా మిగిలిన 1,862 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందివ్వా లన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన 2.0 పథకంలో భాగంగా 8,900 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారన్నారు. ఎస్సి, ఎస్టీలతో పాటు బిసిలు అధిక సంఖ్యలో వున్న కోవూరు నియోజకవర్గానికి అదనంగా మరో 10 వేల ఇళ్ళను మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రి పార్థసారధిని కోరారు. డెల్టా ఏరియా కావడంతో చాలా చోట్ల ప్రభుత్వ స్థలాల కొరత వుందని అటువంటి ప్రాంతాలలో ప్రైవేట్ భూమి కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు యివ్వాలని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కాలనీలలో రోడ్లు, విద్యుత్ తాగునీటి సదుపాయాలు కల్పించాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచనతో స్పందించిన మంత్రి పార్థసారధి ప్రభుత్వ గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 2500 నిర్మాణాలకు గాను కేవలం 640 మాత్రమే పూర్తయ్యాయన్నారు. అసంపూర్తి నిర్మాణాలను తొందరగా పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో డెల్టా ప్రాంతం అధికంగా ఉన్నందున ప్రభుత్వ స్థలాలు అందుబాటులో లేని చోట ప్రైవేటు స్థలాలు కొనుగోలు చేయటానికి చర్యలు చేపట్టాలన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ నియోజవర్గంలో 9400 మంది లబ్ధిదారులు ఇళ్లు కావాలని డిమాండ్ ఉందన్నారు. అవసరమైన వారికి రెవెన్యూ అధికారులు నిర్ణీత సమయంలో పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. పీఎంఏవై 2 లోని నిబంధనలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు గ్రామాలు నుడా పరిధిలోకి రానందున దాదాపు 200 మంది లబ్ధిదారులు నష్టపోతున్నారని, జిల్లా మొత్తంలో కేవలం ఈ ఐదు గ్రామాలు పట్టణీకరణలో భాగం కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గతంలో పూర్తయిన ఇంటి లబ్ధిదారుల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు నూతనంగా పెంచిన మొత్తాలను వర్తింప చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జడ్పీ సీఈవో విద్యా రమ, పంచాయతీ రాజ్, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ లు అశోక్ , విజయన్, వెంకటరమణ, డి ఆర్ డి ఏ పిడి నాగరాజు కుమారి, ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు పాల్గొన్నారు.

ర్యాంకర్స్‌ను అభినందించిన డైరెక్టర్ షాలినిరెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : బి. వి. వి. యస్ మెమోరియల్ గ్రాండ్ ఒలింపియాడ్ టెస్ట్ నందు కందుకూరు నాగార్జున ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూలు విద్యార్థులు బి. సుదిక్ష రాష్ట్ర మొదటి ర్యాంకు, యన్. అక్షయ రెండవ ర్యాంకు సాధించడం పట్ల స్కూల్ డైరెక్టర్ వి. షాలిని రెడ్డి అభినందనందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, బోధించిన అధ్యాపకులకు అభినందనలతో పాటు ధన్యవాదాలు తెలియజేశారు. స్కూల్ ప్రదోనోపాధ్యాయులు డి.బాల బ్రహ్మం, వి.మర్రెడ్డి మాట్లాడుతూ ఐఐటి ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించటం పట్ల ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ప్రమాణాలు అందుకొనటానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కష్టపడి బోధించిన ఉపాధ్యాయులకు కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతోపాటు, ఐఐటి బోధన సిబ్బంది వై. వెంకటేశ్వర్లు, ఏ.కొండలరావు, పి శ్రీనివాసరావు, సి హెచ్ వి రమేష్, కరణం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీలో కారుణ్య నియామకాలు



విశాలాంధ్ర- నెల్లూరు (కలెక్టరేట్) : జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఇద్దరికీ సిహెచ్ హదసా ఆఫీస్ సబార్డినేట్ మండల ప్రజా పరిషత్ కోవూరు ఎం శివ నాగ సాయి లక్ష్మి ఆఫీస్ సబార్డినేట్ మండల ప్రజా పరిషత్ విడవలూరు క్రింద కారుణ్య నియామక పత్రాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈవో ఎమ్ విద్యా రమ, జడ్పీ డిప్యూటీ సీఈవో జె మోహన్ రావు చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ నియామక పత్రాలు అందజేసిన చైర్మన్‌కు సీఈఓకు, డిప్యూటీ సీఈఓకి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లక్కాకులు పెంచలయ్య వీ దేవ ప్రసన్నకుమార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కే భీమ్ రెడ్డి ఎస్కే మా భాష కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఎన్వి సుబ్రహ్మణ్యం ఎస్కే ముజీబ్ ఏ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వేదింపుల కోసం ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం :ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బలమైన గొంతులను నొక్కేసే కుట్ర ఇది తేల్చి చెప్పిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ టీడీపీ కూటమి ప్రభుత్వ కుట్ర రాజకీయాలకు పరాకాష్టగా తప్పుడు వాంగ్మూలంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ధ్వజమెత్తారు. నెల్లూరు వైయస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉగాది పండగ కోసం తన కుటుంబంతో కలిసి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లినప్పుడు, కావాలనే ఆయన ఇంటికి నోటీసు అంటించి మర్నాడే విచారణకు రమ్మనడం అత్యంత హేయమని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆక్షేపించారు. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా సీనియర్ నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఈ వికృత రాజకీయాలు చూసి అన్ని వర్గాల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కాలని కూటమి ప్రభుత్వం ఈ వికృత రాజకీయాలకు పాల్పడుతోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టి మళ్లించాలని ప్రయత్నం చేస్తోంది. కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, వారి ప్రజా వ్యతిరేక పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతుంటే ఓర్చుకోలేక మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకుని ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబం దశాబ్ధాలుగా నెల్లూరు రాజకీయాల్లో ఉంటోంది. అలాంటి వ్యక్తిని కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టాలని చూస్తోంది. ఇలా అక్రమ కేసులు బనాయించి వైయస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను అడ్డుకోవాలని చూడటం అవివేకమే అవుతుంది. కాగా, తాము ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ గారు స్పష్టం చేశారురాజకీయ వేదింపుల కోసం రాజకీయంగా ఎదుర్కోలేని వ్యక్తులను వేదించడం కోసం ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం చేస్తున్నారని ఇలా చేయడం వలన %ాజ , ాా% లు బయట ప్రపంచంలో తప్పుచేసిన వారిలాగా తలెత్తుకోలేక పోతున్నారని అన్నారు. ఇలా చేయడం వలనే ఈ మధ్య కాలంలో సుప్రీం కోర్టు %ాజ , ాా% అట్రాసిటీ చట్టం కఠినతరం చేసిందని అన్నారు. %ాజ , ాా% లు బయట ప్రపంచంలో అవమానాలు పడకూడదని రాజ్యాంగం ఎస్సీఎస్టీలకి అట్రాసిటీ చట్టం ద్వారా రక్షణ కల్పిస్తే రాజకీయ నాయకులు రాజకీయ వేదింపుల కోసం ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టం దుర్వినియోగం చేయడం వలన ఆ చట్టం మీద గౌరవం పోయేలా చేయడంతో పాటు నిజంగా ఇబ్బందులకు గురిఅవుతున్న ఆ చట్టం ఉపయోగ పడకుండా పోయే ప్రమాదం వుందనిఆయనఅభిప్రాయపడ్డారు.

ఆనం ఇంట మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి దేవాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి గృహానికి చేరుకున్నారు. మంత్రి రామ ఆరాయణ రెడ్డి మంత్రి కొలుసు పార్థసారథిని శాలువాతో సత్కరించి మెమెంటో అంద జేశారు. ఈ కార్యక్రమంలో కావలి,ఉదయగిరి ఎంఎల్ఏలు కావ్య కృష్ణారెడ్డి ,కాకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు అందజేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 11 మంది దివ్యాంగులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా బ్యాటరీ ట్రై సైకిల్స్ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమంకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. దివ్యాంగులను మరింతగా ఆదుకునేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల కాలంలో దివ్యాంగులకు ఎన్నో సేవలు అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎంపీకి తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ ,సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటసుబ్బయ్య ఎంపీడీవో శైలేంద్రబాబు పాల్గొన్నారు.

మంత్రి పార్ధ సారథికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆత్మీయ ఆహ్వానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాష్ట గృహ నిర్మాణ, ప్రజా సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారథి ఎమ్మెల్యే ప్రశాంతి ఆత్మీయ అతిధ్యం స్వీకరించి తేనీటి విందుకు హాజరయ్యారు. శుక్రవారం నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసానికి విచ్చేసిన మంత్రి పార్ధ సారధికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పుష్పగుచ్చంతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇంట మంత్రి అల్పాహార విందు ఆరగించారు. ఈ తేనీటి విందులో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మే 20లోగా అన్ని పనులు పూర్తి చేయాలి :కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఇటీవల శంకుస్థాపన చేసిన 303 పనులను నిర్దేశించిన మే 20లోగా పూర్తి చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశించారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో 303 పనులకు సంబంధించి పురోగతిపై ఆరా తీశారు. ఇప్పటివరకు ప్రారంభం కాని 40 పనులను గుర్తించి వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వీటిని ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యత పరంగా ఎటువంటి రాజీ పడేది లేదని, నిర్దేశించిన ప్రమాణాలు కనుగొనంగా పనులు జరగాలన్నారు. పనులు పూర్తికాగానే వీటిని స్థానిక ప్రజలు,నాయకుల చేత ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగ డిఈ శేషగిరిరావు, అధికారులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ : ఫైలేరియా జిల్లా అధికారిణి ఈ. హుస్సేనమ్మ

విశాలాంధ్ర-కలువాయి:కలువాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా జిల్లా అధికారిని ఈ. హుస్సేనమ్మ ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధి గురించి మండలంలోని ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆమె ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లను అందజేశారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా ఫైలేరియా వ్యాధి ఎలా వస్తుంది.. దాన్ని మనం ఎలా నివారించాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఎం విజయలక్ష్మి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఆంజనేయ వర్మ, సిహెచ్ఓ జయశీల, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ రఘురామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో సాధికారిక సభ్యుల సమావేశం

విశాలాంధ్ర-కావలి : కావలి కాలుగోలమ్మ పేట 34వ వార్డు కుటుంబ సాధికారిక సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ మాజీ కౌన్సిలర్ మారిశెట్టి రమేష్ 72వ బూత్ ఇంచార్జ్ సుందర్ శ్రీనివాస్ 73 వ బూత్ ఇంచార్జ్ రామయ్య, సాధికారిక సభ్యులు పాల్గొన్నారు.

నిరు పేదలకు పాదరక్షలు పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి గుడి దగ్గర పార్కు వద్ద వేసవికాలం సందర్భంగా 40 మంది నిరుపేదలకు చెప్పులు మరియు ఆహార పొట్లాలు, మజ్జిగ కందుకూరు సర్కిల్ ఆఫీస్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కె.అనూష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏ. ప్రశాంతి పాల్గొని చెప్పులు ఆహార పట్నాలు పంపిణీ చేయడం జరిగింది. వేసవికాలంలో ఇటువంటి మంచి కార్యక్రమం చేయటం చాలా మంచి కార్యక్రమం అని ప్రశాంతి తెలియజేశారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన జనసేన నేత నివాస్ సర్వేపల్లి

విశాలాంధ్ర -రాపూరు : వెంకటగిరి నియోజకవర్గంలోని యాతలూరు పంచాయతీలోని యాతలూరు గ్రామంలో జనసేన పార్టీ నాయకులు మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ (సివిల్ సప్లై) సొసైటీని, దాళారులును ఆకస్మిక తనిఖీ చేయడం మరియు రైతులతో ప్రత్యేకంగా చర్చించారు. నాదెండ్ల మనోహర్ రైతులను ఎన్నో ప్రశ్నలు అడిగి రైతులుకు గత వైసీపీ గవర్న మెంట్ మోసం చేశారని. కాబట్టి కూటమి ప్రభుత్వం వచ్చాక మంచి చేస్తుందని కూడా రైతులుకు గుర్తు చేయడం జరిగిందని రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు నివాస్ సర్వేపల్లి, జనసైనికులు పాల్గొన్నారు.

రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి :కావలి ఏ.ఓ లలిత

విశాలాంధ్ర-కావలి : కావలి మండలంలోని రైతుల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కావలి వ్యవసాయ అధికారిణి (ఏఓ) లలిత వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం కావలి వ్యవసాయ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలకు రైతులకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూనిక్యూ ఐడెంటిఫికేషన్ నెంబర్) తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ సంఖ్య ద్వారానే రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా అందుతుందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఏఓ లలిత మాట్లాడుతూ, వ్యవసాయ సహాయకులు (వీఏఏలు) గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల రైతులకు పంట నష్టం పరిహారం, రాయితీపై విత్తనాలు మరియు ఎరువులు, రైతు భరోసా వంటి అనేక ప్రయోజనాలు అందుతాయని వివరించారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా వీఏఏలు చొరవ చూపాలని ఆమె కోరారు.ఇప్పటివరకు నమోదు చేసుకోని రైతులు

వెంటనే తమ సమీపంలోని వ్యవసాయ కార్యాలయాన్ని లేదా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఏఓ లలిత విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది అన్ని విధాలా సహకరిస్తారని ఆమె హామీ ఇచ్చారు. నిర్దేశిత సమయంలోగా లక్ష్యాన్ని చేరుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలులో మజ్జిగ చలివేంద్రాన్ని రవి ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా వ్యవసాయ అధికారి జహీర్ మాట్లాడుతూ వేసవి కాలంలో పేదల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రవి ఫర్టిలైజర్స్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఇందులో భాగంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి కాలమంతా చలివేంద్రం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన భవన సముదాయాలు త్వరలో ప్రారంభం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లో తాహసిల్దార్ కార్యాలయం,సబ్ ట్రేజరి,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయల నూతన భవనాల సముదాయం వేగవంతంగా పనులు జరుగుతోంది. ప్రారంభోత్సవానికి తుది మెరుగులు దిద్దుకొంటున్న నూతన భవన సముదాయాలు.త్వరలో ప్రారంభించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

దేవాదాయా శాఖ పరిధిలోకి మూడు గుళ్ళు

విశాలాంధ్ర-కావలి :పట్టణంలో ఎంతో ప్రసిద్ధి చెందిన మూడు దేవాలయాలను ప్రభుత్వం పూర్తిస్థాయి ఆధీనంలోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ గ్రూప్ ఈవోనే కావలి పట్టణంలోని ఈ మూడు ఆలయాలకు సైతం ఈవోగా వ్యవహరించనున్నారు. కావాలి గ్రామ దేవత కలుగోల శాంభవి అమ్మవారి ఆలయం, పాతూరు శివాలయం, విష్ణు ఆలయాలను స్వాధీనం చేసుకున్నారు. నోటీసులు అంటించారు. ప్రత్యేకంగా హుండీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందితో చర్చించారు. కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తాపీపకుండా ఒకటో పట్టణ ఎస్సై షేక్ జమాల్ వలి బ%శీ%దోబస్తు చర్యలు చేపట్టారు.

నాబార్డు అసిస్టెంట్ మేనేజర్ డి.వి. దినేష్ కుమార్‌కు అభినందనలు

విశాలాంధ్ర-రాపూరు: పట్టణంలోని అర్య వైశ్య కుటుంబానికి చెందిన బాపూజీ పెద్ద కుమారుడు దోర్నాదుల వెంకట దినేష్ మహా రాష్ట్రంలోని పూణేలో నాబార్డు అసిస్టెంట్ మేనే జర్ గ్రేడ్ ఏ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారు. ఎల్‌కెజి నుండి పదవతరగతి గుడ్ షెప్పర్డ్ పాఠశాలలో చదివారు. జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రభుత్వ సంస్థ అయిన నాబార్డులో ఏ గ్రేడ్ ఉద్యోగం సాధించినందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,సిబ్బంది మండలంలోని ఆర్యవైశ్యులు దినేష్ కుమార్‌ను అభినందించారు.

జయభారత్ హాస్పిటల్‌కు రూ.2 లక్షలు విరాళం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జయభారత్ హాస్పిటల్‌లో బెజవాడ రామచంద్రా రెడ్డి కంటి విభాగం ద్వారా పేదలకు చేస్తున్న ఉచిత కంటి ఆపరేషన్స్ చేస్తున్న "నేత్ర రక్ష సేవా పథకం "కు బెజవాడ రామచంద్ర రెడ్డి మనమడు సునీల్ కన్‌స్ట్రక్చన్ అధినేత బెజవాడ సునీల్ చంద్రారెడ్డి, వారి ఉమ సింహపురి వైద్య సేవా సమితి చైర్మన్ ద్వారా రెండు లక్షల రూపాయలను చెక్‌ను కోశాధికారి గుర్రం సుధాకర్‌కు అందచేశారు. ఈ సందర్భంగా సీతారామి రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా వీరు తండ్రి బెజవాడ శ్రీకృష్ణారెడ్డి కంటి ఆపరేషన్స్, వైద్య పరికరాలకు కొరకు విరాళం అందచేశారని గుర్తు చేశారు. ఆయన అందచేసిన విరాళంతో 100మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్స్ చేస్తామని తెలిపారు. దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ గురుప్రసాద్ పాల్గొన్నారు.

వలేటివారిపాలెం మండల ఏపీఓగా దయాసాగర్

విశాలాంధ్ర -వలేటివారిపాలెం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వలేటివారిపాలెం మండలం నూతన ఏపీఓగా కె. దయాసాగర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ఏపీఓగా విధులు నిర్వర్తిస్తున్న ఉమామహేష్ బదిలీ అయ్యారు. వారి స్థానంలో నెల్లూరు జిల్లా అనంత సాగర్ మండలం నుండి కె దయాసాగర్ బదిలీపైవలేటివారిపాలెం మండలం వచ్చా

రు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ లు ప్రసాదు, మాలకొండయ్య, అశోక్, నాగార్జున, మాలకొండయ్యలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ టెక్నీకల్ అసిస్టెంట్ లను పీల్డ్ అసిస్టెంట్ లను సమన్వయం చేసుకుంటూ మండలానికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తామన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తామన్నారు. కూలీలకు అవగాహన కల్పించి ప్రభుత్వం నిర్దేశించిన కూలి పొందే విధంగా పనులు చేపిస్తామని అన్నారు.ఉపాధిహామీ కూలీలకు, సిబ్బందికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఏమైనా సమస్యలు వస్తే తన ద్రుష్టికి తీసుకొని వస్తే సమస్యను పరిష్కరిస్తానన్నారు.

ఆదిమూర్తి పురం గ్రామంలో గ్రామసభ

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని ఆదిమూర్తిపురం గ్రామం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలు తో తాసిల్దార్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల నాయకుడు సాగు నీటి సంగం సర్పంచ్ జాగర్లమూడి శ్రీనివాసరావు తాసిల్దార్ కోటేశ్వరరావుతో రైతుల సమస్యలు చర్చించిన తదుపరి.. గ్రామంలో రైతులు అందరితోటి భూ సమస్యలు, రీ సర్వే గురించి రైతులుకు అవగాహనా కల్పిస్తూ గ్రామం మొత్తం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జాగర్లమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ఈ రీ సర్వే ఒక మంచి అవకాశం అని, గతంలో సుమారు 60 స%ా%వత్సరాలు క్రితం సర్వే జరిగిందన్నారు. దాని తర్వాత మళ్ళీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సర్వే జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం లో రైతులను ఎప్పుడు పట్టించు కొన్న పాపాన పోలేదన్నారు. గతంలో రైతు లు భూమి ని సర్వే చేపించు కోవాలంటే ఆఫీస్‌లు చెప్పులు అరిగేటట్టు తిరిగిన ప్రయోజనం వుండేది కాదు అని అంటున్నారు. కాని ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు రూపాయి ఖర్చు లేకుండా తమ భూములను సర్వే చేసి కొత్త పాస్‌బుక్‌లు ఇవ్వటం జరుగుతుంది అని కావున ఈ అవకాశంను రైతులు అందరు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్వో మాలకొండయ్య, సర్వేరు మన్మధ, ఇంకా రెవిన్యూ అధికారులు, రైతులు మంచాల ఏడుకొండలు, తలపనేని నరసపనాయుడు, పోలినేని మాల్యాద్రి, గోపిదేసు కొండయ్య, పాటిబండ్ల చినమాలకొండయ్య,ఐతా నారాయణ, కొల్లా రామకృష్ణ, పాటి బండ్ల వేణు గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వృద్ధులకు. చీరలు వితరణ, అన్నదానం

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు నివాసులు కీ శే కె.సోమరాజు 25 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు, కోడళ్ళు నెల్లూరులో ఉంటున్న కె శ్రీనివాసరావు - యన్ సి లలిత, ఢిల్లీలో నివాసం ఉంటున్న కె కనకారావు-విజయలక్ష్మి లు కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో 30 మంది నిరుపేద వృద్ధులకు చీరలు ఇవ్వడంతో పాటు వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కీ శే కె.సోమరాజు కుటుంబ సభ్యులు విశ్రాంత లెక్చరర్ జార్జినా,స్టెల్లా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత లెక్చరర్ జార్జినా మాట్లాడుతూ నేటి దాతలు సంయుక్త సేవా సంస్థ సభ్యులైనటువంటి శ్రీనివాసరావు, కనకారావులు వారి అమ్మ సోమరాజు జ్ఞాపకార్థంగా పేదలకు చీరలు ఇచ్చి, భోజనం పెట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే ఆమే కోడళ్ళు లలిత, విజయలక్ష్మిలక కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామన్నారు. ఈ సందర్భంగా సోమరాజు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవం తున్ని ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను అభినందించారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం..ముస్లిం ఐక్యవేదిక ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పెద్ద బజారు మర్కజ్ అహమదియా మసీదు వద్ద వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నిరశన కార్యక్రమం జరిగింది. ఎన్ని అభ్యంతరాలు తెలిపిన ఎన్ని ఆందోళనలను చేసిన, ససేమిరా అంటూ కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం, వక్ఫ్ చట్ట సవరణలను కక్షపూరితంగా ఆమోదింప చేసుకుంది. ఈ సవరణలు వివక్షతో కూడుకున్నాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా ఈ బిల్లుకు ఆమోదం తెలపడం శోచనీయం. భారత దేశ స్వతంత్ర సిద్ధికి ప్రాణాలు అర్పించిన దేశం ముద్దు బిడ్డలైన ముస్లిం సోదరులకు పార్లమెంట్ సాక్షిగా అన్యాయం జరిగింది. ఈ నల్ల చట్టాన్నిఖండిస్తున్నాముఈ నల్ల చట్టం పై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేయాలి, వక్ఫ్ (సవరణ) బిల్లు 2025రాజ్యాంగ వ్యతిరేక బిల్లు, భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ న్యాయం వంటి ప్రాథమిక హక్కులను కల్పిస్తుంది. ఈ సందర్భంలో, వక్ఫ్ (సవరణ) బిల్లు లోక్‌సభలో రాజ్యసభలో ఆమోదం పొందినప్పటికీ, దీనిని రాజ్యాంగ వ్యతిరేకంగాభావించడానికి అనేక కారణాలు ఉన్నాయనివిమర్శకులు వాదిస్తున్నారు. ఈ బిల్లు భారత రాజ్యాంగంలోని కొన్ని ముఖ్యమైన ఆర్టికల్స్‌ను ఉల్లంఘిస్తుంది, ముఖ్యంగా మత స్వేచ్ఛ, సమానత్వం, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుంది. ఈ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉంది. ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ జియాఉల్ హక్,రాష్ట్ర మైనారిటి నాయకులు షేక్ సిద్దిక్, జిల్లా సిపిఐనాయకులు సయ్యద్ సిరాజ్, కోస్తా ఆంధ్ర మైనారిటీ రైట్స్ అధ్యక్షులు మొహమ్మద్ ఉమర్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షాహుల్, అమానుల్ల, ఆంజాద్, అశ్లం, మిన్ హాజ్, షబ్బీర్,షఫీ, రఫీ, ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: తాహసిల్దార్

విశాలాంధ్ర -మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినరీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ సిహెచ్. సుబ్బయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన రీ సర్వేపై మనుబోలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల వారికి మరల ఈ సర్వే నిర్వహిస్తున్నారని రీసర్వే సిబ్బందికి రైతులు సహకరించి ఒకవేళ అందుబాటులో లేకున్నా మరలా ఆయన సర్వే చేయించుకునే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా నేషనల్ ఖాతా నెంబర్ పెద్ద సమస్యగా ఉందని వాటిని కూడా పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా భూ యజమానులు చాలామంది మరణించి ఉన్నారని ఆ సమస్యను కూడా పైసలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వీరభద్ర స్వామి ఆలయం నుంచి రాజశేఖర్ రెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి మంజుల, మండల సర్వేరు శ్రీనివాసులు, వీఆర్వో నాగార్జునరెడ్డి, మురళి, శ్రీనివాసులు, సర్వేర్లు: వంశీ ,నాగేంద్ర ,శివ, కిషోర్ నాయకులు: మాజీ ఎంపీపీ రామిరెడ్డి, ముంగర విజయభాస్కర్ రెడ్డి, దండు చంద్రశేఖర్ రెడ్డి, అంకయ్య గౌడ్, శివుడు రాజా,మండల రీసర్వే సిబ్బంది గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

లింగన్నపాలెం ప్రాథమికపాఠశాలలో యానివర్స్ డే

విశాలాంధ్ర -కొండాపురం : మండలంలోని లింగన్నపాలెం గ్రామం మండల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం యానివర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్. ఆర్. కె. చైర్మన్ మందపల్లి మాధవరావు హాజరై ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే ఉపకర్ణలను అందజేసేందుకు ముందుకు వచ్చామని తెలిపారు అనంతరం పాఠశాలలో ఆటల ,పోటీల లో గెలుపొందిన వారికి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయరహదారిపైగుర్తుతెలియనిమృతదేహం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంకప్పరాళ్లతిప్ప,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకుసమీపంలోనెల్లూరు వైపువెళ్లే జాతీయరహదారికి డివైడర్ల మధ్యలో శుక్రవారం సుమారు 30 సంవత్సరాల లోపు వయసుగల వ్యక్తి మృతదేహం పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. వ్యక్తిఒంటిపైచొక్కాలేకుండా,నల్లని ఫాంటు ధరించి, బోర్లాపడిఉన్నాడు. సమాచారంఅందుకున్న పోలీసులు, మృతదేహాన్ని పరిశీలించి మృతికి గలకారణాలను విచారిస్తున్నారు. ప్రమాదవశాత్తు మరణించాడా? ఇతరకారణాలు ఏమైనాఉన్నాయా? అసలు మరణించినవ్యక్తిఎవరు?అనే అంశాలనువిచారించి,స్థానిక రెవెన్యూఅధికారులసమక్షంలో శవ పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తంశవాన్ని కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించనున్నట్లు బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్ తెలిపారు.

బోధిసత్వ అంబేద్కర్ జయంతి స్మృతిలో బృందావనం యూత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: బోధిసత్వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణ నడిబొడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఏప్రిల్ 1నుండి 13వ తారీకు వరకు నివాళి కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. ఏపిడి అసోసియేషన్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ,దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలనుండి జరుగుతున్నాయి. అందులో భాగంగా నాలుగో రోజు బృందావనం యూత్ వారు ఉదయం 7:30 గంటలకు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బృందావనం యూత్ నాయకులు రాహులు, సిహెచ్ దీపక్, డి నాగవర్ధన్ డి రింకు . జే ప్రణయ్, పి మధు డి మణి. కె. మను సాయి, నవీన్, సి హెచ్.రూపేష్, జీవన్, పి.గిరి, పి శ్రీమత్ సామాజికవేత్త గేరా చిరంజీవి న్యాయవాదులు ముప్పవరపు.కిషోర్, డి. మాధవరావు ,ఉపాసక గాండ్ల.హరిప్రసాద్, ఎ. ఎ. డి ఉపాధ్యక్షులు చనమాల. కోటేశ్వరరావు, గుడిమెట్ల ప్రసన్నాంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాలు

విశాలాంధ్ర -ముత్తుకూరు : ఆధార్ కార్డు లేని గిరిజనుల కోసం వారికి ఆధార్ కార్డులు కొత్తగా నమోదు చేసేందుకై మండలంలోని పంచాయతీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కేంద్రం ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో నాగమణి తెలిపారు. ఈమెరు కామే శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో ఆధార్ కార్డులు లేని, ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నవాటిని సవరించి సుమారు 400 మంది గిరిజనులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టడం జరిగిందన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు దీనిని గిరిజనులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని వారికి ఇది ఒక సువర్ణ అవకాశమని ఆమె తెలిపారు. అలాగే ఆధార్ కేంద్రాలకు గిరిజనులు వచ్చేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో శివ భాస్కరరావు, ఐటీడీఏ అడిషనల్ ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ఆఫీసర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.